శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సాధిద్దాం



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని విఆర్‌సి కూడలి నందు అంబేద్కర్ విగ్రహానికి నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ మంగళవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలకు అనుగుణంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ, మహిళా సాధికారత ధ్యేయంగా అన్ని పదవులలో మహిళలకు 50 శాతం అవకాశాలు కల్పిస్తూ అంబేద్కర్ ఆశయాలు సాధించే దిశగా ముందుకు వెళుతున్నారని కొనియాడారు. సమాజంలో అన్ని వర్గాల గురించి ఆలోచించినటువంటి మహానుభావుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని, ఆయన ఆశయాలు సాధించడం కోసం మనంతరం ఐకమత్యంగా పోరాడాలని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మేయర్ పిలుపునిచ్చారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**నెల్లూరు డిసెంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, అబ్దుల్‌అజీజ్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు, పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పనబాక.లక్ష్మి, కార్య నిర్వాహక కార్యదర్శి పెళ్ళకూరు.శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని.రామారావు, నెలవల.సుబ్రమణ్యం, పరసారత్నం, కంభం.విజయరామిరెడ్డి, చెంచలబాబుయాదవ్, వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డి, మొయినుద్దీన్, బొమ్మి.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంతో ముందుకు వెళ్ళాలి



**నెల్లూరు డిసెంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి టీడీపీ నాయకులపై జరుగుతున్న దాడులు చేసిన వారిపై కేసులు పెట్టినా పట్టించుకోని అధికారులపై ప్రేవేటు కేసులు వేయాలని, సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని తెప్పించుకుని న్యాయపరంగా ముందుకు వెళ్ళాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్రలు నిర్ణయించారు. మంగళవారం నగరంలోని మినిబైపాస్ రోడ్డులో ఉన్న జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ అధ్యక్షతన ఉమ్మడి నెల్లూరు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సోమిరెడ్డి, రవిచంద్ర, నెల్లూరు, ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బిసీ.జనార్ధన్‌రెడ్డిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమం, ఓటర్ల జాబితా పరిశీలన, నెల్లూరు జిల్లాలో నెలకొని ఉన్న సమస్యలు, జిల్లావ్యాప్తంగా టీడీపీ నేతలపై జరుగుతున్న దాడులను గురించి చర్చించారని ఆ పార్టీ కార్యాలయం నుంచి వెలువడిన ఒ ప్రకటనలో తెలిసింది. ఈ సమావేశంలో మాజీ కేంద్రమంత్రి పనబాక.లక్ష్మి, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కురుగొండ్ల.రామకృష్ణ, బొల్లినేని.రామారావు, పాశం.సునీల్, నెలవల.సుబ్రమణ్యం, మాలేపాటి.సుబ్బానాయుడు, ఇంటూరి.నాగేశ్వరరావు, పోలంరెడ్డి.దినేష్‌రెడ్డి, తాళ్ళపాక.రమేష్‌రెడ్డి, పరసా.వెంకటరత్నం, కొమ్మి.లక్ష్మయ్యనాయుడు, కంభం.విజయరామిరెడ్డి, ఆనం.వెంకటరమణారెడ్డి, డాక్టర్ జెడ్.శివప్రసాద్, చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, బుల్లెట్.రమణ, సూర.సుధాకర్‌రెడ్డి, మబ్బు.దేవనారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నారపు.శెట్టిపాపారావు, పర్వీన్‌తాజ్, తాళ్ళపాక.అనూరాధ, వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డి, వేనాటి.సతీష్‌రెడ్డి, పెళ్ళకూరు.శ్రీనివాసులురెడ్డి, గూటూరు.మురళికన్నబాబు, చెంచలబాబుయాదవ్, జన్ని.రమణయ్య, దావా,పెంచలరావు, బొమ్మన.శ్రీధర్, బొమ్మి.సురేంద్ర, పమిడి.రవికుమార్‌చౌదరి, మళ్ళిశెట్టి.వెంకటేశ్వర్లు, కంచర్ల.శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మౌలిక వసతులు



**నెల్లూరు అర్భన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ వారి కార్యాలయంలో నెల్లూరు సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో ఉన్న స్క్రాప్ సామగ్రిని టెండర్లు పిలిచి ఈ నెలాకరులోగా విక్రయించాలన్నారు. అవసరమైన పరికరాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. సీసీ కెమెరాలు, ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్‌కు నూతన అగ్రిమెంట్లు తయారు చేసి సంబంధిత నూతన ఏజెన్సీలను నియమించాలన్నారు. రోగులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని సదుపాయాలను సకాలంలో సమకూర్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ సిద్దానాయక్, ఏపీఎంఐడిసీ ఈఈ విజయభాస్కర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, డాక్టర్ గీతాలక్ష్మి, కమిటీ కోఆర్డినేటర్ సునంద లక్ష్మి, సభ్యులు అభిషేక్, శ్రీనివాసులురెడ్డి, వీరభద్రారెడ్డి, కారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



**నెల్లూరు అర్భన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ప్రపంచం మొత్తం గర్వించదగ్గ అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మనకు అందించిన గొప్ప మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు కొనియాడారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తితో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరికి పుట్టుకతోనే అన్ని హక్కులు కల్పించాలనే గొప్ప సంకల్పంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. రాజ్యాంగంలో ఆయన కల్పించిన సమాన హక్కులతో దేశంలో ప్రస్తుతం సుపరిపాలన సాగుతుందని ఫలితంగా వివిధ రంగాల్లో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఆర్టీసి లక్ష్యం



**కావలి, డిసెంబరు 6 ప్రభాతవార్త** ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఆర్టీసి సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకొని ఆర్టీసి సంస్థ పయనిస్తోందని ఎపిఎస్‌ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ సి.హెచ్.ద్వారక తిరుమలరావు తెలిపారు. కావలి ఆర్టీసి డిపోలో మంగళవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. జవహర్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యకార్యదర్శిగా ప్రమాణం చేసిన రోజే ఆయనను కలిసి ఆర్టీసి ఆధునీకరణ, విద్యుత్ బస్సుల వినియోగం,కార్మికుల సంక్షేమంపై చర్చించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆర్టీసి బస్టాండ్‌లలో ఖాళీ స్థలాలను వ్యాపార అవసరాలకు అద్దె ప్రాతిపదికన కేటాయిస్తామని ఆయనకు వివరించడం జరిగిందన్నారు.డిపోలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఆయన సమావేశమయ్యారు. డిపోలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం గ్యారేజిలో మొక్కలు నాటారు. అనంతరం ఆదర్శ ఉద్యోగుల అభినందన కార్యక్రమంలో పాల్గొని మెమోంటోలు అందజేశారు. బస్టాండ్ ఆవరణలో ఆయన అధికారులతో నకసిక పర్యంతం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు బ్రహ్మానందరెడ్డి, ఆదాం సాహెబ్, జిల్లా ప్రజారవాణా అధికారి పి.వి.శేషయ్య, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ చిరంజీవిరావు, డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్లు కె.వి.ఆర్.బాబు, ఎస్.కె.ఖాజామొహిద్దీన్, ఆర్టీసి సివిల్ ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## తిప్పలో ఇరువర్గాలు ఘర్షణ...ఒకరికి కత్తి పోట్లు

**బిట్రగుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్పలో సోమవారం రాత్రి బాకీ విషయమై ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు జరిగి కత్తి పోట్లకు దారితీసిన సంఘటన జరిగినట్లు బిట్రగుంట ఎస్ఐ చినబలరామయ్య తెలిపారు.ఈ ఘర్షణలో పీడిగ చినరమేష్ కత్తి పోట్లకు గురయ్యాడని ఆయనను ప్రధమ చికిత్స కోసం 108 వాహనంలో కావలి ఏరియా వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ఆసుపత్రిలో చేర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇరువర్గాల వారు ఫిర్యాదు చేయడంతో కేసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దాం



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్, కమిషనర్‌లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జాతీయ నాయకులలో అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తిగా నిలిచి పేద, బడుగు బలహీనులకు రాజ్యాంగపరంగా అనేక చట్టాల రూపకల్పనతో వారి అభ్యున్నతికి కృషి చేశారని వివరించారు. భారతదేశంలో బడుగు, బలహీన వర్గాలకు ఆనాటి దుస్థితిని గమనించిన అంబేద్కర్ వారి అభ్యున్నతికి రాజ్యాంగంలో ఎన్నో ప్రత్యేక హక్కులు కల్పించాలని కులమతాలకతీతంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే భారతదేశం నేటికీ ఐక్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యాకసిరి వాసంతి, బొబ్బల శ్రీనివాసులు యాదవ్, చేజర్ల మహేష్, సత్తార్‌బాషా, వైసీపీ నాయకులు షంషుద్దీన్, నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న వర్షాలకు అప్రమత్తంగా ఉండండి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 6, ప్రభాత వార్త:** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రానున్న భారీ వర్షాలకు నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ హరిత ఆదేశించారు. కార్యాలయంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశాన్ని కమిషనర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాల సూచనల నేపథ్యంలో కార్పొరేషన్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి బాధితుల నుంచి సమాచారం తెలుసుకుని వెంటనే స్పందించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో స్థానికంగా సమస్యలు ఏర్పడితే 18004251113, 0861 2301541 నెంబర్లకు సమాచారం అందించి నగరపాలక సంస్థ నుంచి తగిన సహాయం పొందాలని కమిషనర్ సూచించారు. పాదచారులు, వాహనచోదకులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రధాన ప్రాంతాలలో అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలు భారీ వృక్షాలు, హోర్డింగుల సమీపంలో నిలవడం, వాహనాలు పార్క్ చేయడం, విద్యుత్ స్తంభాలను చేతితో తాకడం వంటి ప్రమాదరకర చర్యలకు దూరంగా ఉండాలని కమిషనర్ సూచించారు. నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులు, ఇండోర్, ఔట్‌డోర్ సిబ్బంది, సచివాలయ సెక్రటరీలకు సెలవులు రద్దు చేస్తున్నామని, అత్యవసర సేవలు అందించేందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు.

## కిసాన్ క్రాఫ్ట్ కార్మికుల ఆందోళన

**పొదలకూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త** పొదలకూరు మండలంలోని కిసాన్ క్రాఫ్ట్ సంస్థలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులను అకారణంగా తొలగించడంతో సహోద్యోగులు ఆందోళనకు దిగారు మంగళవారం ఫ్యాక్టరీ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది.బాధితుల కథనం మేరకు మండలంలోని ఆనాటికండ్రికకు చెందిన ఉమాశంకర్ ఏడాదిన్నర నుండి అదే విధంగా సంగం మండలం వెంగారెడ్డిపాలెంకు చెందిన శ్రీనాద్ ఏడాది నుండి కిసాన్ క్రాఫ్ట్‌లో టెక్నిషియన్స్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపద్యంలో ఎటువంటి కారణం లేకుండా ఆఇద్దర్ని యాజమాన్యం తొలగించింది.

మమ్మల్ని ఎందుకు తొలగించారో చెప్పమంటే కనీసం యాజమాన్యం సమాధానం చెప్పడం లేదని



వారు ఆరోపించారు. ఏటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఉన్నట్టుండి విధుల నుండి ఊడగొడితే తాము ఏమి చేయాలంటు బాధితులు వాపోతున్నారు.

ఈ విషయం తెలుసుకున్న మిగిలిన 2 మంది కార్మికులు,ఉద్యోగులు ఉద్వాసనకు గురైన వారితో కలిసి ఆందోళనకు దిగారు.ఏ కారణంతో వారిని తొలగించారో చెప్పాలంటు యాజమాన్య ప్రతినిధులను నిలదీశారు.ప్రస్తుతం యాజమాన్యం ఉదో్యగస్తులతో మంతనాలు చేస్తున్నారు. ఉద్వాసనకు గురైన ఉద్యోగులు మీడియాతో మాట్లాడుతు తాము ఏమి తప్పు చేయలేదని కారణం లేకుండా తమను తొలగించారని దీనికి సమాధానం అడిగితే కంపెనీ ఇష్టం అంటు నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నారని ఉద్యోగులు వాపోయారు. న్యాయం చేయాలంటు మీడియాకు తెలిపారు.

## ఘనంగా హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** జిల్లాకు సంబంధించి పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం 60వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విజయరావు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అనేక ఇతర శాఖలలో హోంగార్డులు అందిస్తున్న సేవలను గుర్తించి హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హోంగార్డ్స్ అందరికి జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. విధులలో ఉత్తమ సేవలందించిన హోంగార్డులకు మొమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖకు వెన్నెముక వలె నిలిచి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్నారని అభినందించారు. మన దేశంలో ప్రప్రథముగా 1946వ సంవత్సరంలో బొంబాయిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సమాజంలో కొంతమందితో పోలీసు వారికి సహాయముగా డాక్టర్‌లు, ఉన్నత ఉద్యోగులు, సేవా దృక్పథముతో ఈ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు, 1963వ సంవత్సరం డిసెంబరు 6వ తేదీన మన రాష్ట్రంలో హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ ప్రారంభించబడిందని పేర్కొన్నారు. ఆనాటి నుంచి హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ ప్రజలకు విశేష సేవలు అందిస్తుందన్నారు. ఈ హోంగార్డ్స్ వ్యవస్థ



మొట్టమొదటి కాలంలో తమ సేవలను ఉచితంగా అందించేవారని తెలిపారు. కాలక్రమేణా వారికి గౌవవేతని ఇచ్చేవారని తెలియజేశారు. హోంగార్డ్స్ తమకు అప్పగించిన బాధ్యతలను నీతి నిజాయితీలతో, చిత్తశుద్ధితో నిర్వర్తించి అందరికి మార్గదర్శకంగా నిలిచినట్లు, హోంగార్డ్స్ తమ విధులు అంకితభావంతో అందించి ప్రజల యొక్క మన్ననలను పొందుతున్నట్లు, జిల్లాలో హోంగార్డులు పోలలీసులతో సమానంగా అన్ని రకాల సేవలు జిల్లా ప్రజలకు అందిస్తున్నారని, వరదలు, కరోన, రొట్టెల పండుగ, వినాయక చవితి, తిరుమల బ్రహ్మోత్సవాలు, విఐపి బందోబస్తులలో కూడా సేవలందించారని వివరించారు. ఎంతో క్రమశిక్షణతో నిర్వహించి నెల్లూరు జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అడిషినల్ ఎస్పీ (అడ్మిన్) హిమవతి మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ట పెంచడానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు, హోంగార్డ్స్ తమ విధులు అంకితభావంతో పోలీసు వారితో సమానంగా ప్రజలకు సేవలు అందించారని, పోలీసు శాఖలో మీ పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. అనంతరం అడిషినల్ ఎస్పీ (ఎఆర్) శ్రీనివాసరావు మాట్లాడుతే పెరేడ్ బాగా చెప్తారని, పోలీసు శాఖలోని అన్ని ఉద్యోగాలలో మీరు కూడా ఉంటారని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చక్కగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా హోంగార్డు యూనిట్ ఆర్ఐ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం మహిళలతో కలిపి 723 మంది హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. హోంగార్డుల సంక్షేమంలో భాగంగా ముఖ్యమంత్రి జీవో నెంబరు 876 ప్రకారం నెల జీతం 18వేల నుంచి 21వేల వరకు పెంచడం ఎంతో హర్షనీయమని తెలిపారు. జిల్లాలోని హోంగార్డుల సంక్షేమంలో భాగంగా యాక్సిస్ బ్యాంకు ద్వారా జీరో బ్యాలన్స్ అకౌంట్ ప్రారంభించి ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 30 లక్షల బీమా సదుపాయం, అలాగే పోలీసు ఆసుపత్రిలో హోంగార్డులకు ఉచిత వైద్య సదుపాయం, సబ్సిడీ క్యాంటీన్ నందు స్మార్ట్‌కార్డు సదుపాయం, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ నందు కార్పొరేట్ వైద్య సదుపాయం తదితర సంక్షేమ పథకలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు, జిల్లాలో చనిపోయినా, పదవీ విరమణ పొందిన వారికి ఒక్కరోజు వేతనం అందరూ స్వచ్ఛంధంగా అందజేయడం మన జిల్లాలోనే మొట్టమొదటిగా ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హోంగార్డులలో ఉత్తమ సేవలందించిన జి.అశ్విన ్కుమార్, వి.ప్రభాకర్, జి.శ్రీకాంత్, ఎం.విష్ణు, జి.మోహన్, ఎం.శాంసన్, ఆర్.సతీష్ కుమార్, వి.అరుణ, పి.రమణమ్మ, షేక్ షర్మిలకు ఎస్పీ అభినందించి మొమెంటోలు అందజేశారు.

# అంబేద్కరిజం చదవండి



**కలువాయి డిసెంబర్ 6 ప్రభాతవార్త:** అంబేద్కర్ జయంతి రోజున, వర్దంతి రోజుని అంబేద్కర్ నామాని జపించడం, జోహార్లు చెప్పడం, కీర్తించడం మానాలని ఎడిపిఎస్ జిల్లా అధ్యక్షులు నిజమాల ప్రసాద్ పేర్కొన్నారు. అంబేద్కర్ జపం మాని అంబేద్కరిజాన్ని చదవండి... ఆచరించండి, బోధించడ అని ఆయన తెలిపారు .మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్దంతి సందర్భంగా స్దానిక బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక రంగంలో ప్రతి ఘటన ,పోరాటం,రాజకీయ అధికారం కోసం పోరాటం,భావజాలాలు,రంగంలో నవయాన బౌద్దంతంతో సాంస్కృతిక విప్లవ పోరాటం చేయడం బహుజనుల తక్షణ కర్తవ్యంగా గుర్తించి అంబేద్కర్ సిద్దాంతాన్ని ముందుకు తీసుకొని వెళ్లడం మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎడిపిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి నరసయ్య,బిసి నాయకులు హరిబోయిన మల్లికార్జునయ్య,నూటేటి నరసింహులు,మండల నాయకులు రేవూరు శ్రీనివాసులు,సోకా రమణయ్య, సురేష్, సూరి,కార్యకర్తలు పాల్గోన్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త :** ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని ఆల్ ఇండియా ఎస్‌సి,ఎస్‌టి ,బిసి ,మైనార్టీ వెల్‌పేర్ రాష్ట్ర అద్యక్షులు గంటా నరసింహు కొనియాడారు. 66 వ వర్దంతి సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు ఆయన రొట్టెలు, పండ్లు పంపీణి చేశారు. అలాగే అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ చిత్రపటాని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అంటరానితనం కోసం కృషి చేశాని మహానీయుడని ప్రశంసించారు.బడగు,బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కలి ్పంచి వారిని ఉన్నత స్దానానికి తీసుకొని వెల్లిన మహానీయుడు అని కొనియాడారు. ప్రజలకు ఓటు హక్కు కల్పించి ఓటు విలువ తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి రఘునాద్, ఎస్‌టి అబ్దుల్లా, పల్లాపల్లి రామయ్య, శ్రీనివాసులు, వెంకయ్య, అంకయ్య, దయాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

# బిసి సంఘ నేతపై దాడి అమానుషం



**వింజమూరు, డిసెంబర్6 ప్రభాతవార్త:** పుంగనూరులో ఆదివారం అధికారపార్టీ నేతల ఆధ్వర్యంలో జరిగిన బోడె రామచంద్రయ్య యాదవ్ ఇంటిపై జరిగిన దాడి అమానుషమని ఉదయగిరి నియోజకవర్గ యాదవసంఘ నేతలు చల్లా యానాదయ్య పేర్కొన్నారు . మంగళవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామచంద్రయ్య యాదవ్‌పై జరిగిన దాడి రాష్ట్రంలోని యాదవుల ఆగ్రహా గురైందన్నారు. రైతుభేరీ సభ పెట్టి రైతుల బాధలు, కష్టాలు తెలియజేయడం రామచంద్రయ్య చేసిన తప్పా అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిసి లను అలుసుగా చూస్తుందని, దాడులు, దౌర్జన్యాలతో ప్రజల నోరు మూయించాలని చూస్తుందన్నారు. సుమారు 300మంది గూండాలు మారణాయుధాలతో వచ్చి రామచంద్రయ్యపై దాడి చేయడం, గేట్లు, పగులగొట్టడం దారుణమన్నారు. యాదవుల ఆగ్రహానికి ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు . ప్రజా స్వామ్యంలో సభలు, సమావేశాలు జరపడం సర్వసాధారణమని అయితే ప్రభుత్వం ప్రతిదానికి అడ్డుతగలడం భావ్యం కాదన్నారు. రాష్ట్ర మంత్రి సైతం రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి తన అనుచరులను ఉసిగొలిపి విధ్వంసం చేయించడం సరికాదన్నారు. ఇప్పటికే రైతు, ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న భౌతిక దాడులతో ఈ ప్రభుత్వం మరింత అప్రతిష్టపాలు కావడం ఖాయమన్నారు. కావున దాడిపై విచారణ జరిపి దోషులు ఎంతటివారైనా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేగా మధుయాదవ్, చల్లా శ్రీనివాసులు యాదవ్, తోడెందుల చెంచయ్యయాదవ్, ఉంటా నర్సింహులుయాదవ్, గుండుబోయిన నాగయ్య యాదవ్, గుండుబోయిన శ్రీనివాసులు యాదవ్, ఆనంగి శ్రీనివాసులు యాదవ్, కృష్ణయ్య యాదవ్,గోసు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**వింజమూరు, డిసెంబర్6ప్రభాతవార్త:** వింజమూరు పట్టణంలోని బంగ్లాసెంటర్‌లో అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను అంబేద్కర్ ధర్మపోరాటసమితి ఆధ్వర్యంలో నేతలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ మాశిలామణి హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల ప్రజల విముక్తి ప్రధాత, తత్వవేతత్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ బాల్యం ఎంతో ఒడిదుడుకులతో సాగినప్పటికీ గొప్ప విద్యావేత్తగా ఎదిగాడన్నారు. అంబేద్కర్‌ను నడిచే విజ్ఞాన ఖనిగా, మాట్లాడే మ్యూజియంగా తన సమకాలీన మేధావులచేత కొనియాడబడిన మహా మేధావి అన్నారు. దోపిడి, సామాజిక వ్యవస్థచేత అన్యాయానికి, అణచివేతకు , అవమానానికి , వెలివేతకు గురికాబడిన అణచివేత ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అర్పించిన గొప్ప త్యాగధనుడని కొనియాడారు. ఆయన ఆశయాలకనుగుణంగా దళిత బహుజనులు పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎడిపిఎస్ నాయకులు గుజ్జుచెన్నయ్య, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మద్దూరి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు పందిటి అంబేద్కర్, ఊటుకూరు మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, టిడిపి ఎస్సీసెల్ నాయకులు గంగపట్ల వెంగయ్య, ఆరికొండ శ్రీనివాసులు, దళిత బహుజన నాయకులు పెద్దన్న , ఎపి ఎమ్మార్పీఎస్ నాయకులు బూదాల ప్రేమదాస్, పెద్దేటి చెన్నయ్య, కృష్ణయ్య, జ్యోతి చిన్నంకుల్, రామ్మోహన్, జయరాములు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు



**వింజమూరు, డిసెంబర్6 ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని ఎఏవాడలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని ఎంఎస్‌పి నాయకులు జి.ఆనంద్ మాదిగ ఆధ ్వర్యంలో నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్‌పి జిలా ్ల నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దూరి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం అనే గ్రంథాన్ని రచించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడ్డాడని, తనజీవితాన్ని భారతదేశానికి అంకితం చేశారని, ఆయన చేసిన సేవలతో ప్రస్తుతం దేశం స్వచ్ఛమైన పాలనను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగపట్ల పెంచలరావ్, గంగపట్ల నాగరాజు, గంగపట్ల శివ, మల్లెల రాజశేఖర్, పచ్చా వెంకటకృష్ణ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**వింజమూరు, డిసెంబర్ 6ప్రభాతవార్త:** వింజమూరులో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను ఎస్ఎం నేతలు ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో బంగ్లాసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని కోట్లాదిమంది ప్రజలు అస్పృశ్యత అనే శాపంతో కృంగిపోతున్న సమయంలో ఉదయించిన సూర్యుడు అంబేద్కర్ అన్నారు. విశాలమైన భారతదేశంలో వివిధ జాతులు, వివిధ మతాలు, వివిధ కులాలు ఐక్యంగా ఉండేందుకు అద్భుతమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన ఘనుడన్నారు. అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గంగపట్ల వెంగయ్య, నియోజకవర్గ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి ఆరికొండ శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ దంతులూరి వెంకటేశ్వరరావ్, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, టిడిపి జిల్లా మహిళాకార్యదర్శి జయలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, మండల ఉపాధ్యక్షుడు గురజాల వాసు, మాజీ పట్టణ అధ్యక్షుడు మంచాల శ్రీనివాసులు, నాయకులు పాములపాటి మాల్యాద్రి, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు పెద్దేటి చెన్నయ్య, మునగంటి తిరుపతాచారి, వాణిజ్యవిభాగం నాయకులు చావా మహేంద్ర, చెన్నుపాటి ప్రసాద్, చెరుకూరు వెంకటేశ్వర్లు , గోపాల్, సుబ్బరాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైనిక సంక్షేమ సహాయనిధికి విరాళాలు



**వింజమూరు, డిసెంబర్6ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిషత్ లోని పాతూరు గంగమిట్టలోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సైనికి సంక్షేమ సహాయ విరాళాలను సేకరించి మండల విద్యాశాఖాధికారి మాలకొండలరావ్‌కు 13,150రూపాయలను అందజేశారు. ఈసందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులు విరాళాలు సేకరించడం ఎంతో సంతోషకరమని ఈ నిధిని కేంద్ర ప్రభుత్వ ఆర్మీకి పంపుతామని ఎంఇఒ తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జూపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుడు కొండారెడ్డి , విద్యార్థిని, విద్యార్థులు , ఎంఇఒ కార్యాలయ సిబ్బంది ధర్మారెడ్డి, మౌనిక, శ్రీహరిలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సిద్ధాంతాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



**ఉదయగిరి డిసెంబర్ 6 ప్రభాతవార్త :** ఉదయగిరి పట్టణంలోని స్దానిక అంబేద్కర్ భవనం ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంపిఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి బకీర్‌జాషువా మాదిగ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశవ్యాప్తంగా ఎస్‌సి,ఎస్‌టి ,బిసి మైనార్టీ కులాలకు చెందిన వారు కలిసి కట్టుగా ఐక్యంగా లేకపోతే రాబోయే రోజులలో బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు ఇచ్చిన హక్కులను మనమే పోగొట్టుకున్నట్లు అవుతుందని తెలిపారు. ఇప్పటి నుండే దళితులు రాజ్యాధికారం చేపట్టుటకు కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలను సిద్దాంతాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు వెళ్లలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు బెజవాడ బాలగురయ్య, కన్నెమరకల పెంచలయ్య,సుందరబాబు, కిరణ్‌కుమార్, తిరిపాలు, ప్రసాద్, హజరత్,బిసి నాయకులు నాగేంద్రయాదవ్,మైనార్టీ నాయకులు షేక్ బాబు, తదితరులు పాల్గోన్నారు.

# డా॥ బీఆర్ అంబేద్కర్‌కు ఘననివాళి

**వలేటివారిపాలెం డిశంబరు 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డా॥బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. స్దానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీవో రఫీక్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యాలయసిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధిహామీ సిబ్బందితోపాటు పలువురు పాల్గొన్నారు. డా॥ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫీక్ అహ్మద్, ఏపీవో షమీర్ బాషా,సీనియర్ సహాయకులు రవికుమార్,టెక్నికల్‌సిబ్బంది చింతా ప్రసాద్,వైసీపీ నేతలు అనుమోలు వెంకటేశ్వర్లు, పరిటాల వీరాస్వామి,చుండి సర్పంచ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిసిలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత సియం జగన్‌దే



**కావలి, డిసెంబరు 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసికు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి వైసిపి కార్యాలయంలో బిసి నేతలతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో బిసిలకు అన్ని పదవులలో ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలో కూడా బిసిలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నేడు విజయవాడలో జరిగే వైఎస్ఆర్‌సిపి జయహో బిసి గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా బిసిలకు ప్రాధాన్యత ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని రకాలుగా బిసిలకు న్యాయం చేయడం జరిగిందన్నారు. సియం జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం ఒక్కటేనని పేదరికంలో మగ్గుతున్న ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు అన్ని రకాలుగా తోడ్పాటనందిస్తూ వారి ఎదుగుదలకు కృషి చేస్తున్నారన్నారు. గతంలో బిసిలు అంతా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావుకు అండగా వున్నారన్నారు. ఆ తర్వాత మన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అండగా వున్నారని తెలిపారు. జగన్ పాదయాత్రలో బిసి సమస్యలు తెలుసుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షా 65 వేల కోట్ల రూపాయలకు బిసిలకు అందజేశారన్నారు. ఇంత మంచి చేస్తున్న సియం జగన్మోహన్‌రెడ్డికి అండగా బిసిలు వుండటం సంతోషంగా వుందన్నారు.

నేడు విజయవాడలో జరుగుతున్న బిసి గర్జనకు బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ బస్సులలో బయలుదేరి బిసి గర్జనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, వైసిపి నాయకులు సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, షాహుల్ హమీద్, ఎగూరు చినపుల్లయ్య, నాగన్నగారి శ్రీనివాసులు, కుట్టుబోయిన బ్రహ్మానందం, తదితర బిసి నేతలు పాల్గొన్నారు.

# రేపు ఎల్లుండి ప్రజాప్రతినిధులకు శిక్షణ



**వలేటివారిపాలెం డిశంబరు 6, ప్రభాతవార్త :** గ్రామ పరిపాలనపై గ్రామస్థాయి రిసోర్స్‌పర్సన్‌లకు ఈ నెల 7,8 తేదీలలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రఫీక్ అహ్మద్ తెలిపారు. 2023-24 ఏడాదికి గ్రామ/ బ్లాక్ స్థాయి ప్రణాళికలపై గ్రామస్థాయి ఆర్.పి .లకు మండలస్దాయిలో శిక్షణ ఇస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ తరగతుల్లో ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రంట్‌లైన్‌వర్కర్స్, మండలస్దాయి అధికారులు, రిసోర్స్‌పర్సన్‌లు హాజరుకావల్సి ఉంది. 7వతేదీ బడేవారిపాలెం ,శింగమనేనిపల్లె, కొండారెడ్డిపాలెం, నేకునాం పురం, నలదలపూరు, అత్తంటివారిపాలెం, శాఖవరం, చుండి, లింగపాలెం గ్రామాల ప్రతిని ధులుకు, 8వ తేదీ కాకుటూరు, నూకవరం,కలవల్ల, శామీరపాలెం, అయ్యవారిపల్లె, పోలినేనిపాలెం, పోలినేనిచెరువు, కొండసముద్రం, ఉప్పలపాడు, అమ్మపాలెం, వలేటివారిపాలెం గ్రామాల ప్రతినిధులకు ఉదయం 9 నుంచి సాయంకాలం 5.30గ॥లకు వెలుగు కార్యాలయంలో శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# టిడ్కో ఇళ్లు స్వాధీనపరచాలి

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు నగర సమితి ఆధ్వర్యంలో నగదు చెల్లించిన టిడ్కో లబ్ధిదారులందరికి వెంటనే ఇళ్లు స్వాధీనపరచాలని మంగళవారం నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో ఎదుట లబ్ధిదారులతో కలిపి నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కన్వీనర్ అరిగెల నాగేంద్ర సాయి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టిడ్కో ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇండ్లలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం లక్ష రూపాయల నగదు చెల్లించిన వందల మంది ప్రజలు నేడు నిరాశ్రయులుగా రోడ్డు మీద పడిపోయారని, అప్పులు చేసి, వడ్డీలకు నగదు తీసుకున్నా చాలక మహిళలు మంగళసూత్రాలు సైతం అమ్మి నగదు చెల్లించారని వివరించారు. ఐదు సంవత్సరాలు గడచి ప్రభుత్వం మారినా నగదు చెల్లించిన టిడ్కో లబ్ధిదారులను పట్టించుకోకపోవడం, మరో పక్క బ్యాంకు లోను చెల్లించాలని ఒత్తిడి తేవడంపై తీవ్రమైన నిరసన వ్యక్తపరిచారు. కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి నగదు చెల్లించిన టిడ్కో లబ్ధిదారులకు న్యాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు వి.రామరాజు, కె.ఆంజనేయులు, జిల్లా సమితి సభ్యులు వాటంబేటి నాగేంద్ర, ఆదినారాయణ, నగర సీపీఐ నాయకులు షేక్ ముక్తియార్, కె.స్టాలిన్, కె.సతీష్, సుబ్బరాయులు, ప్రత్యూష్, మహమ్మద్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు జియాఉల్ హక్ ఘన నివాళి



**నెల్లూరు టౌన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత స్వాతంత్ర్య సమర యోధుడు, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటు పడిన మహానేత, దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన, మహోన్నత కీర్తి శిఖరం భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ముస్లీం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ జియాఉల్‌హక్ మంగళవారం ఘనంగా నివాళి అర్పించారు. నెల్లూరు నగరంలోని జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 1992లో డిసెంబరు 6న అతి పురాతన కట్టడాలు అయిన, ప్రసిద్ధి చెందిన బాబ్రీ మసీదును సంఘ్ పరివార్, బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, కరసేవకులు అన్యాయంగా కూల్చివేసిన విషయం అందరికి తెలిసిందేనని గుర్తు చేశారు. డిసెంబరు 6న భారత ప్రజాస్వామ్యానికి ఎప్పటికి బ్లాక్‌డేగా మిగిలిపోతుందన్నారు. బాబ్రీ మసీదును అపవిత్రం, కూల్చివేత అన్యాయానికి ప్రతీక. దాన్ని విధ్వంసానికి బాధ్యులైన ఎవరూ శిక్షించబడలేదు. తాము మాత్రం ఆ ఘటనను మరచిపోలేమని అన్నారు. భవిష్యత్తు తరాలు గుర్తించుకునేలా చూస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, న్యాయ శాఖలు ప్రార్తనా స్థలాల చట్టం - 1991ను అమలు చేసి అన్ని ప్రార్థనా స్థలాలను రక్షించాలని డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ ఆశయసాధనకు యువత కృషిచేయాలి



**నెల్లూరు, డిసెంబరు6 ప్రభాతవార్త-విద్య:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాధన కోసం యువత కృషిచేయ్యాలని జనసేనపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుగుల కిషోర్ పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం నగరంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గునుగుల మాట్లాడుతు అంటరాని తనం, కుల వ్యవస్థ రాజ్యమేలుతున్న తరుణంలో సామాన్యమధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన అంబేద్కర్ అన్నీటిని ఎదిరించి నిలుచున్నారన్నారు. కృషితోనాస్తి దుర్భిక్షం అనే నానుడికి ప్రత్యక్ష్య నిదర్శనం బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితమేనన్నారు. వెనుకబడిన కులాలకు చెందిన ఆయన స్వశక్తితో చదువుకుని ఎదిగి భారత రాజ్యాంగాన్ని రచించే సితికి చేరుకోవటం అభినందనీయమని ఆయన జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. దేశంలో అభివృద్ధి ఫలాలు అన్నీ వర్గాల వరాకి అందుతునా ్నయంటే అంబేద్కర్ కృషే ఇందుకు కారణమన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని, అంబేద్కర్ ఆశయబావాలతో విలాసవంతమైన జీవితాన్ని వదిలి ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన తమ అదినేత పవనకళ్యాణ్‌ను ప్రజలు ఆదరించాలన్నారి కోరారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు పూసల మల్లేశ్వరరావు, మడపర్తి ప్రశాంత్, అనుదీప్, షాజహాన్, అలేక్, రాజా , ఇంతియాజ్, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

# జక్కా వెంకన్న విగ్రహాన్ని ఏర్పాటు చేద్దాం సహకరించండి



**బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త:** జిల్లా గౌరవించదగ్గ మహోన్నత వ్యక్తి దివంగతనేత జక్కా వెంకన్న అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి కొనియాడారు. పల్లిపాలెం గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్దంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లాంటి మహానాయుల ఆశయాలతో దేశంలోని రాష్ట్రాలన్ని పాలన సాగించాలని కోరారు. అలాగే పేద ప్రజలకోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ ్యక్తి జక్కా వెంకన్న విగ్రహాన్ని దామరమడుగులో తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని దానికి పార్టీలకు అతీతంగా నాయకులందరు ముందుకు రావాలని ఆయన కోరారు. అలాంటి మహానీయుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం మనకెంతో గర్వకారణమని అన్నారు.ఈకార్యక్రమంలో నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి,ఎంపిపి మనె ్నపల్లి శ్రీనివాసులు, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపిడిఒ నరసింహరావు,తహసిల్దారు ప్రమీలా,టంగుటూరు మల్లికార్జునరెడ్డి,మండలపార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి,,కౌన్సిలర్లు చీర్ల ప్రసాద్‌యాదవ్, షేక్ షకిలా బేగం, బెళ్లం మల్లారెడ్డి,కంతా అనంతమ్మ,వైసిపి నాయకులు బట్టా ప్రవల్లిక,బట్టా విల్సన్, డాక్టర్ అల్లాబక్ష, దామరముడుగు నాయకులు బాస్కర్,అహ్మద్, జైరామిరెడ్డి,పంచాయితీరాజ్ ఏఇలు,శ్రీనివాసులురెడ్డి,మల్లికార్జున,ట్రాన్స్‌కో ఎ.ఇ దోరసానమ్మ, గ్రామ సర ్పంచ్ పలుశాకల అధికారులు పాల్గోన్నారు

# అంబేద్కర్ సేవలు నిరుపమానం



**కావలి, డిసెంబరు 6 ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు నిరుపమానమని కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కావలి మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ పార్కులోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంబేద్కర్ పెద్ద మహానుభావుడు అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయన్నారు. ఆయన చూపిన మార్గంలో అందరు పయనించాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేదావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**కోవూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా లిఖిత పూర్తక రాజ్యాంగాన్ని రచించిన మహామేదవి అని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి కొనియాడారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆమహానీయుడు వర్దంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అంబేద్కర్ కేవలం కొన్ని వర్గాలకో కొందరికే పరిమితమౌతున్నారని ప్రచారం చేస్తున్నారని అది సరికాదని అన్నారు. ఆమహా నీయుడు అందరి వాడేనని ఆయన తెలిపారు. ఆయన రూపొందించన రాజ్యాంగాం ద్వారానే అందరికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రవికుమార్, విజయ్, మురళీకృష్ణారెడ్డి, నాశిర్, అశోక్, గోపాల్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త** ప్రపంచ మేధవి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని టిడిపి కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి కొనియాడారు. తెలుగుదేశం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆయన ఆశయసాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సంఘం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, జిల్లా బిసి సంఘం కార్యదర్శి బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు, బండ్ల కొండయ్య, నియోజవర్గం క్రిష్టయన్ సంఘం అద్యక్షులు ఉసురుపాటి ప్రసాద్, తాళ్ల నరసింహస్వామి, వల్లూరు శ్రీనివా సులు, దుగ్గిశెట్టి హరినాద్, సోల్లేటి ప్రభాకర్, మైనార్టీ నాయకులు అక్తర్, మాల్యాద్రి, దశరద్‌కుమార్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## బోగోలులో అంబేద్కర్ మహాపరి నిర్వహణ దినం



**బిట్రగుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్దంతిని జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రజాసం ఘాలు మహాపరి నిర్వహణ దినంగా పాటించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దళితుల అభ్యున్నతికి చేసిన కృషి, రాజ్యాంగ రచన చేసి పలు సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడుగా అభివర్ణించారు. అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ ఆయుర్వేద అధికారి డాక్టర్ చంద్రశేఖర్, జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షుడు బత్తుల రవిచంద్ర, మానవ హక్కుల పరిరక్షణ మండల కన్వీనర్ ఎస్.కె.నూరుద్దీన్, బొంతా సునీల్, బోగిరి యోహాన్, మిట్టా అశోక్, వాకర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కుందుర్తి శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ నేత జయరాజ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విశ్వనాధరావుపేట పంచాయతీలో గ్రామ సర్పంచ్ గండూరు మంజుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించార. ఈ కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు ఎస్.కె.మహబూబ్‌బాషా, ఆర్.చైతన్య, వైసిపి నేత గండూరు శ్రీనివాసులు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**బిట్రగుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త** బోగోలు పంచాయతీలోని కప్పరాళ్ళతిప్ప బోడెన్‌పేటలో మం గళవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బోగోలు, అల్లూరు, దగదర్తి మండల స్థాయి హార్డ్ టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది బోడెన్‌పేట యవకులు క్రీడలను ప్రోత్స హించాలనే ఉద్దేశంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. ఇక్కడ యువకులు అన్ని రంగాలలో మరింత రాణించాలని ఆయన ఆకాంక్షించారు. టోర్నమెంట్ నిర్వాహకులు, వైఎస్ఆర్ యూత్ నాయకులు మేకల శ్రీనివాసులు, పీట్ల మహేష్, చల్లా జోషి, పీట్ల చంటి, పీరిగ రమేష్‌లను ఆయన అభినందించారు. అంతకుముందు నిర్వాహ కులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, తిప్ప గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



**కోవూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసిల్దారు ఎం పద్మజా తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయితీ నేతాజి నగర్‌లోని వైకెఆర్ అండ్‌కె ప్రభుత్వ డిగ్రీకళాశాలలో డిగ్రీ విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు 2023 జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది అత్యంతప్రాధన్యత సంతరించుకున్నదని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఓటు హక్కుపై పూర్తి స్దాయిలో అవగాహన కల్పించుకోవాలని అన్నారు. ఈకార్యమ్రంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.పి .లక్ష్మీప్రసన్న, అద్యాపకులు, ఆర్ఐ రమణయ్య, తదితరులున్నారు.

## అంబేద్కర్‌కు పల్లాల ఘన నివాళులు



**నెల్లూరు టౌన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** డాక్టర్‌బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ కొత్తూరులోని అంబేద్కర్ విగ్రహానికి మన ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లాల వెంకటేష్, కటారి శివ, కె.బెన్ని, స్రవంతో, వినోద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మహానేత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



**కావలి రూరల్, డిసెంబరు 6 ప్రభాతవార్త** దేశం గర్వించదగ్గ మహానేత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కావలి రూరల్ మండలం గౌరవరం పంచాయతీ సర్పంచ్ దేవరపల్లి రాధిక తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం సర్పంచ్ రాధిక ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ అంటరానితనం రూపుమాపేందుకు ఆయనచేసిన కృషి ప్రశంసనీయమని తెలి పారు. ఆయన ఆశయాలను మనమంతా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవరం పంచాయతీ కార్యదర్శి రవిచంద్రకుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## దొంగస్వామి దురాక్రమణలో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి



**నెల్లూరు టౌన్, డిసెంబరు 6, ప్రభాత వార్త:** చేవూరి దొంగస్వామి ఆక్రమించిన చెరువు పొరంబోకుని వెంటనే స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హేతువాద సంఘం రాష్ట్రాధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గుడ్లూరు మండలం చేవూరు సర్వే నెంబరు 879లో కోట్లాది రూపాయల విలువ చేసే చెరువు పొరంబోకు ప్రభుత్వ భూమిని రామదూత అనే దొంగస్వామి ఆక్రమణ నుంచి స్వాధీనం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలిచ్చి సంవత్సరంన్నర గడిచినప్పటికి సంబంధిత అధికారులు బాధ్యతారాహిత్యంగా నిర్లక్ష్యం వహించడం సరి కాదన్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ మంత్రికి, ముఖ్యమంత్రికి పిర్యాదు చేసినా అధికారులలో ఏమాత్రం స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చేవూరు సాగుచెరువు (గతంలో ప్రకాశం జిల్లా) సర్వే నెంబరు 879లోని కోట్లాది రూపాయల చెరువు పొరంబోకు భూమిని ఒక దొంగ స్వామి ఆక్రమించి, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆ భూమి మొత్తం తనదేనని, ఇతరులెవ్వరికి హక్కు లేదని, ఒక తప్పుడు అఫిడవిట్ సృష్టించి 25 సంవత్సరాల నుంచి రామదూత ఆశ్రమం ఏర్పాటు చేసుకుని యాగాలు, యజ్ఞాలు, వ్రతాలు అంటు అమాయక ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కూడా ఏ మాత్రం పట్టించుకున్న నాథుడే లేదని వాపోయారు. ఈ సమావేశంలో హేతువాద సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ రాచపాళెం రఘు, జయరాములు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## 26 మంది జెడ్పీ వాకర్స్‌లకు ఎంజిఎఫ్ పతకాలు, జ్ఞాపికలు బహుకరణ



**నెల్లూరు టౌన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని డీఎన్ఎస్ఎస్ఎస్ సంస్థ ఆవరణలో మంగళవారం తుంగ నారాయణరెడ్డి పర్యవేక్షణలో 26 మంది జెడ్పీ వాకర్స్ సభ్యులకు ఎంజిఎఫ్ పతకాలు, జ్ఞాపికలు బహుకరణ చేశారు. ఈ సందర్భంగా 26 మంది జెడ్పీ వాకర్స్ సభ్యులకు శాలువాలు కప్పి, పూల కిరీటాలు ధరింపజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం సి.హెచ్.భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించారు. అంతర్జాతీయ వాకర్స్ అధ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి, కార్యదర్శి లక్ష్మణకుమా ర్‌రెడ్డి, కోశాధికారి నలుబోలు బలరామయ్యనాయుడు, ఎలక్ట్ గవర్నర్ ఎం.వి.రెడ్డి, వాకర్స్ గౌరవ సలహాదారు మెట్టు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి ఖాజా మస్తాన్, కోశాధికారి యు.చెంచయ్య, సలహాదారు ఎం.వి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంధం అంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**నెల్లూరు టౌన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్‌క్లాస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గంధం అంకయ్య ఆధ్వర్యంలో మంగళవవారం ఘనంగా నిర్వహించారు. నెల్లూరు నగరం వీఆర్‌సీ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విగ్రహం ప్రాంగణమంతా వివిధ రకాల పూలతో అందంగా శోభాయమానంగా కనుల పండువగా అలంకరించారు. ఈ సందర్భంగా గంధం అంకయ్య మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ రాజ్యమేలుతున్న రోజుల్లో అంబేద్కర్ బలహీన వర్గాల కోసం ఎంతో పోరాటం చేసి భారత రాజ్యాంగం నందు అణగారిన వర్గాలకు సముచిత స్థానం కల్పించచిన మహానుబావుడని కొనియాడారు. కొన్ని కులాలకే పరిమితమైన రాజ్యాధికారినికి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టిలందరికీ కూడా అవకాశం రావాలంటే అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగపరంగా అమలుపరచితే కానీ అణగారిన జాతులు ముందుకు నడిపించుటకు ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాస్ ఫెడరేషన్ సిద్ధంగా ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య, జిల్లా కార్యదర్శి మొగల్ అస్లాం బాషా, నగర ఇన్‌చార్జ్ భీమవరపు వెంకటేశ్వర్లు, జలదంకి రమేష్, ఉప్పుటూరు భాస్కర్, పొదిలి మోహన్, రూరల్ ఇన్‌చార్జ్ కరిముల్లా, ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాస్ ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్దంతి



**బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని జొన్నవాడ రోడ్డు సర్కిల్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్దంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. నేటి తరం ఆయన అడుగుజాడలలో నడవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, కౌన్సిలర్లు, చీర్ల ప్రసాద్‌యాదవ్, షేక్ షకిలాబేగం, కంఠా అనంతమ్మ, మోర్ల జయంతి, బెళ్లం మల్లారెడ్డి, మోర్ల మురళీ, డాక్టర్ అల్లాబక్ష, దళితనేతలు పచ్చామధుసూదన్‌రావు, భీమతాటి వెంకటరమణయ్య, బట్టా విల్సన్, బట్టా ప్రవల్లిక, మోర్ల భరత్ తదితరులు పాల్గోన్నారు.

## టిడిపి కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళి



**సైదాపురం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** సైదాపురంలోని టిడిపి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా దళిత టిడిపి కార్యకర్తలు మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోయిన రమేష్‌బాబు మాట్లాడుతూ కుల పునాదుల మీద దేనిని సాధించలేం... ఒక జాతిని నీతిని నిర్మించలేం అని సమాజానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని తెలిపారు. బానిసత్వం, అంటరానితనంపై పోరాడిన యోధులు అని తెలిపారు.

## అల్లూరులో అంబేద్కర్ వర్ధంతి



**అల్లూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్దంతి కార్యక్రమాన్ని మంగళవారం అల్లూరు పాత బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర స్థాయి దళిత నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లు కల్పించి ఆర్థికంగా ఎదిగేందుకు పాటుపడ్డారన్నారు. అన్ని కులమతాలకు స్వేచ్ఛా సమానత్వాన్ని కల్పించిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్త్రీ విముక్తి మహిళల సమాన హక్కుల కోసం కేంద్ర మంత్రి పదవిని తృణపాయంగా త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సాల్మన్‌రాజు, దాసరి పోలయ్య, పప్పు సుధాకర్, ముసలి నరేంద్ర, పొంగులూరు సుధాకర్, అరగల రమణయ్య, దానం మాల్యాద్రి, అశోక్, కావలి కృష్ణ, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న లేఅవుట్లను పరిశీలించిన కావలి ఆర్డీవో



**అల్లూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని జగనన్న లేఅవుట్లను కావలి ఆర్డీవో శీనానాయక్ మంగళవారం పరిశీలించారు. ముందుగా కొత్తసింగపేట, సింగపేట మెయిన్, చవటపాళెం, దయాకర్‌రెడ్డి లేఅవుట్, టైలర్స్ కాలనీలలో జగనన్న హౌసింగ్ లేఅవుట్లను పరిశీలించి ఇళ్ల నిర్మాణ పురోగతిని హౌసింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాల్ని ఈ నెల 21వ తేది నాటికి పూర్తి చేసి ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అల్లూరు ఇన్‌చార్జ్ తహాశీల్దార్ చెంచయ్య, హౌసింగ్ డిఇఇ రంగవరప్రసాద్, ఎఇ జలీల్, కమిషనర్ పణి కుమార్, మండల సర్వేయర్ అనురూఫ్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విఆర్వోలు పాల్గొన్నారు.

## ప్రపంచ మేదావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్




**సీతారామపురం డిసెంబర్ 6 ప్రభాతవార్త** స్దానిక ఎంపిడిఓ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66 వర్దంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహానీయుల విగ్రహా కమీటి ఆద్వర్యంలో ప్రెసిడెంట్ జాషువా ఆద్వర్యంలో ఈవేడులు నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలు కొనియాడారు. ప్రపంచ మేధవి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. కమీటి సభ్యులు నేలటూరు అబ్రహాం, ఏపిఒ సుభాషిణి, సీనియర్ అసిస్టెంట్, ఖలీల్, ఏవి రమణయ్య, మామిడి బాస్కర్, సహదేవ్, కిరణ్, రత్నం, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66 వ వర్దంతి



విడవలూరు డిసెంబర్ 6 ప్రభాతవార్తమండలకేంద్రమైన విడవలూరులోని పొన్నలూరు రామచంద్రారెడ్డి వెంకట సుబ్బమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోడాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్దంతి సభను కళాశాల ప్రిన్సిఫల్ బి సుజాత అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రిన్సిఫల్ మాట్లాడుతు అంబేద్కర్ జ్ఞాన సంపన్నుడని బారత రాజ్యాంగ నిర్మాత అని అనేక కష్టాలను అధిగమించారని అన్నారు. భారతరత్నగా ఆయన వెలుగొందారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకోసం కృషి చేసిన మహానీయుడు అని కొనియాడా రు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

## స్ఫూర్తి ప్రధాత డాక్టర్ అంబేత్కర్



**వరికుంటపాడు, డిశంబర్ 6, ప్రభాతవార్తః** అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరాటంచేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ,దిశలను చూపిన స్పూర్తిప్రధాత భారతరాజ్యాంగనిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేత్కర్ అని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు అన్నా రు. అంబేత్కర్ 66వవర్దంతి సందర్బంగా ఎం.పి.డి.ఒ కార్యాలయంలో అంబే త్కర్ చిత్రపటానికి ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే పంచాయతీ కార్యాలయంలో వరికుంటపాడు సర్పంచ్ కొండిపోగు దిలీప్‌కుమార్ అంబేత్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూర్పు చెన్నంపల్లిలో ఆదర్శా సేవాసంస్త ఆద్వర్యంలో సంస్త అధ్యక్షులు బత్తా ఆదెయ్య అంబేత్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వరికుంటపాడు బస్టాండు సెంటర్‌లోవున్న అంబేత్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ ఎస్.సి సెల్ నేతలు నందిపా టి.ఆ రోన్, లాబాన్, వెంగయ్యలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## అందరికి పౌస్టికాహారం అందాలి



**వరికుంటపాడు, డిశంబర్6, ప్రభాతవార్తః** వై.ఎస్.ఆర్ సంపూర్ణపోషణ పదకంద్వారా బా లింతలు గర్బిణీ స్త్రీలకు తప్పనిసరిగ పౌస్టికా హారం అందించాలని సర్పంచ్‌కొండిపోగు దిలీప్‌కుమార్ అన్నారు. మంగళవారం వరికుంటపాడు గ్రామ పంచాయతీలోని కడియంపాడు అంగ న్వాడీకేంద్రాన్ని ఆయన తనిఖీచేసి సిబ్బందికి పలుసలహాలు సూచనలు అందించారు. మాట్లా డుతు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణపదకం నిర్వహిస్తుందని దీనిద్వారా ప్రతివక్కరు సంపూర్ణ పోషణను పొందవచ్చున్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ మహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దిరెడ్డిపల్లెలో ఇదేమి ఖర్మ

**వరికుంటపాడు, డిశంబర్6, ప్రభాతవార్తః**తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు ఆదేశానుసారం ఉదయగిరి మాజీశాసనసభ్యుడు బొల్లినేని.రామారావు అధ్యక్షతన పెద్దిరెడ్డిపల్లెలో ఇదేంఖర్మ మనరాష్ట్రానికి బుధవారం నిర్వహించడం జరుగుతుందని టి.డి.పి మండల కన్వీనర్ చంద్రా.మధుసూదనరావు తెలిపారు. ఈకార్యక్రమానికి మాజీ ఎం.ఎల్.ఎలు బొల్లినేని.వెంకటరామారావు, కంభం విజయరామిరెడ్డి, మాజీ జట్.పిచైర్మన్ చెంచల్‌బాబు యాదవ్ హాజరు కానున్నారని కావున మండలంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## లక్షా 75 కోట్లుతో సంక్షేమపథకాలు



**బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త** మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో లక్షా 75 కోట్లు సంక్షేమపథకాలు వెచ్చించిన ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ప్రశంసించారు.బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు పల్లిపాళెం గ్రామంలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఈకార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమని ఆయన ప్రశంసించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 39 సచివాలయాల పరిధిలో గడగడపకు కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు వివరించారు.దారమడుగు గ్రామంలో ఎంపి విజయా సాయిరెడ్డి ఇచ్చిన 15 లక్షల రూపాయాలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేసినట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా కులాలకు,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు,అభివృద్ధి పథకాలు మంజూరు చేస్తున్నారని ఆయన చెప్పారు.సచివాలయాలు,వాలింటరీ వ్యవస్ద రెండు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రెండుకళ్ళు అని ఆయన తెలిపారు.వైసిపి నాయకులు,కార్యకర్తలు,అధికారులు చిత్తశుద్దితో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందిస్తున్నారని ఆయన ప్రశంసించారు.ఈసందర్భంగా సిమెంట్‌రోడ్డులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ద న్‌రెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి,ఎంపిపి మనె న్నపల్లి శ్రీనివాసులు,బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీ చైర్‌పర్స న్ మోర్ల సుప్రజ,ఎంపిడిఒ నరసింహరావు,తహసిల్దారు ప్రమీ లా,టంగుటూరు మల్లికార్జునరెడ్డి,మండలపార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి,,కౌన్సి లర్లు చీర్ల ప్రసాద్‌యాదవ్, షేక్ షకిలా బేగం, బెల్లం మల్లారెడ్డి,కంతా అనంతమ్మ,వైసిపి నాయకులు బట్టా ప్రవల్లిక,బట్టా విల్స న్, డాక్టర్ అల్లాబక్షు, దామరముడుగు నాయకులు బాస్కర్,అహ్మాద్, జైరామిరెడ్డి,పంచాయితీరాజ్ ఏఇలు,శ్రీనివాసు లురెడ్డి,మల్లికార్జున ,ట్రాన్స్‌కో ఎ.ఇ దోరసానమ్మ, గ్రామ సర ్పంచ్ పలుశాకల అధికారులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**కోవూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త** భారతదేశంలో అంటరాని తనానికి వ్యతిరేఖంగా అలుపెరగని పోరాటం చేసిన మహానీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్‌బాబురెడ్డి పేర్కున్నారు.కోవూరు వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన వర్దంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దళిత అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి సమాజంలో వారికి ఉన్నత స్దానం కల్పించారని అన్నారు. అటువంటి మహానీయుని అడుగు జాడలలో నేటి యువత పయనించాలని పిలుపునిచ్చారు.పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్ మల్లికార్జునరెడ్డి,మండలపరిషత్ అధ్యక్షులు నరసింహారెడ్డి,యువజన విభాగం అద్యక్షులు చిరంజీవి, వైసిపి నేతలువేమారెడ్డిశివకుమార్‌రెడ్డి,అంజన్‌రావు,మల్లికార్జున,వెంకటేశ్వరరావు,మోషా,కెప్రసాద్ తదితరులున్నారు.

## నిర్ణీత వ్యవధిలోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి



**బిట్రగుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త** బోగోలు మండలంలో జగనన్న లేఅవుట్లలో నిర్మాణంలో వున్న పక్కా గృహాలను ఈ నెల 21 లోగా పూర్తి చేయాలని కావలి ఆర్డీవో శీనానాయక్ ఆదేశించారు. మండలంలోని పలు లేఅవుట్లలో నిర్మాణంలో వున్న పక్కా గృహాలను మంగళవారం గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదిన ఆయా లేఅవుట్లలో నిర్మాణంలో వున్న గృహాలను పూర్తి చేసి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. లేఅవుట్లను పరిశీలించిన అనంతరం ఎంపిడివో కార్యాలయంలో గృహ నిర్మాణాలు పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ఇఇ రంగవర పుప్రసాద్,ఎంపిడివో ఆర్.గోవిందరావు, గృహ నిర్మాణ శాఖ ఎఇ వెంకటయ్య, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలతో అర్ధాంగిని బలితీసుకున్న కొప్పులకు ఉరిశిక్ష విధించాలి

**కావలి రూరల్, డిసెంబరు 6 ప్రభాతవార్త** మూఢ నమ్మకాలతో అర్ధాంగిని బలితీసుకున్న కొప్పుల ప్రసాద్‌ను వెంటనే పట్టుకొని ఉరిశిక్ష విధించాలని జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ శాఖ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కార్యదర్శి హరనాథ్, గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, కమిటీ సభ్యులు వెంకయ్య, జానకిరాం, సుబ్బరాయశర్మ, చాకలకొండ శారద, కళ్యాణిలు డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా దేవేంద్రపాడులో కొప్పుల ప్రసాద్‌కు చర్మంపై మచ్చలు వచ్చి బాధపడుతూ డాక్టర్‌ను సంప్రదించాల్సింది పోయి అత్యాధునిక శాస్త్ర సాంకేతిక యుగంలో కూడా అజ్ఞానాలను సంప్రదించాడని తెలిపారు. నీ చర్మ వ్యాధికి కారణం నీకు ఎవరైనా దగ్గరి వాళ్లు చేతబడి చేసి వుండవచ్చునని దాని వల్లే ఈ మచ్చలు అని వారు చెప్పారని తెలిపారు. దీంతో భార్యపై అనుమానం కలిగి విజ్ఞత కోల్పోయిన ప్రసాద్ భార్య ఎస్తేరు రాణిని పచ్చడి బండతో తలమీద కొట్టాడని తెలిపారు. ఆమెకు తీవ్ర రక్తస్రావమై మరణించిందని తెలిపారు. చంద్రునిపై కాలుపెట్టి అనంత విశ్వంలోకి రాకెట్లు పంపిస్తూ శాస్త్రీయ ప్రగతిని సాధిస్తున్న ఈ యుగంలో కూడా సమాజంలో ఎందరో మూఢ విశ్వాసాల నుండి బయటపడక అనర్ధాలను తెచ్చుకోవడాన్ని జనవిజ్ఞాన వేదిక తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. శాస్త్రీయ దృక్పదాన్ని అలవర్చుకోవాలని వారు కోరారు.

## రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పని చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**నెల్లూరు డిసెంబర్ 6, ప్రభాతవార్త–వైద్యం** అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగం నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ పేర్కొన్నారు. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా నగరంలోని విఆర్సీ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం అనేదే లేకుంటే బడుగు, బలహీన వర్గాల పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే నేడు అణగారిన వర్గాల వారు ఉన్నతమైన ఉద్యోగాల్లో, ఉన్నతస్థాయిలో ఉన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు మిడతల.రమేష్, బి.శ్రీనివాసులు, కాయల.మధు, అశోక్‌నాయుడు, సుబ్బారావు, వాసుదేవరెడ్డి, రాయపు.హరి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్‌కు నివాళులు



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఘనంగా డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్‌కు నివాళులర్పించారు. స్థానిక జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో ఎంఎల్‌సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కొత్తగా నిర్మించిన మోడల్ కేర్ సెంటర్‌ను సందర్శించి ఉపాధి కల్పనా అధికారి ఎ.సురేష్‌కుమార్‌తో కలిసి నివాళులర్పించారు. ఇటీవల కాలంలో మోడల్ కెరియర్ సెంటర్ నెల్లూరులో డ్రోన్ పైలట్ కోర్సు ఒక బ్యాచ్ ముగిసిందన, అంతేకాకుండా వాళ్లందరికీ మంచి ప్లేస్‌మెంట్స్ వచ్చాయని ఇటువంటి లేటెస్ట్ టెక్నాలజీలో యువత ముగ్గు చూపి వాళ్లకు ఉపాధి అవకాశాలు కల్పించుకుని ప్రభుత్వానికి వారి జీవితానికి మంచి పేరు తెచ్చుకోవాలని ఎ.సురేష్‌కుమార్ అన్నారు.

## ఎంప్లాయిమెంట్ మోడల్ కేర్ సెంటర్‌గా జిల్లా ఉపాధి కార్యాలయం



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** జిల్లా ఉపాధి కార్యాలయంలో కొత్త మోడల్ కేర్ సెంటర్‌గా అభివృద్ధి చేశారని ఉపాధి కల్పనా అధికారి ఎ.సురేష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని దానిలో భాగంగా ఎంప్లాయిమెంట్ మోడల్ కేర్ సెంటర్‌గా తీర్చిదిద్దారని ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలిపారు. నిరుద్యోగ యువతకు కౌన్సిలింగ్ సెంటర్‌లో, కెరియర్ సెంటర్‌లో నిరుద్యోగ యువతకు కావాల్సినటువంటి సైకోమెట్రిక్ ఆఫ్ లైన్ టెస్టింగ్ టూల్ ఐటీ లాబ్‌లో చాలా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. నేషనల్ కెరీర్ సర్వీసెస్ పోర్టల్ ప్రతి ఒక్క విద్యార్థి వారి పేరు నమోదు చేసుకోవాలని, అంతే కాకుండా అందులో ఉన్నటువంటి మైక్రోసాఫ్ట్ డీజీ సాక్ష్యం ఇంకా టిసీఎస్ అయాన్ కెరియర్ స్కిల్స్ ఇటువంటి లేటెస్ట్ కోర్సులలో వాళ్లు నైపుణ్యాన్ని పొందాలని ఉపాధి కల్పనా అధికారి సురేష్‌కుమార్ తెలిపారు.

## బడుగు బలహీన వర్గాల సంతోషం రాజ్యాంగంతోనే సాధ్యం



**నెల్లూరు డిసెంబర్ 6, ప్రభాతవార్త–వైద్యం** బడుగు బలహీన వర్గాలు నేడు సంతోషంగా జీవనం సాగిస్తున్నారంటే అది డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే సాధ్యమైందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 65వ వర్ధంతిని సందర్భంగా నగరంలోని విఆర్సీ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అబ్దుల్‌అజీజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన, రాజ్యాంగ రచనల వల్లే నేడు అణగారిన వర్గాల వారు గౌరవంగా జీవిస్తున్నారని అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నారు. వారు ఉన్నతస్థాయిలో ఉన్నారంటే అది అంబేద్కర్ చూపిన బాటేనని కొనియాడారు. ఆయన రాసిన రాజ్యాంగం ప్రకారమే నేడు ప్రభుత్వాలు నడుస్తున్నాయన్నారు. దేశాభివృద్ధికి నేటి యువత ఆయన ఆశయాలను పుణికి పుచ్చుకుని దేశ అభ్యున్నతికి పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, శ్రీపతిబాబు, సాభిర్‌ఖాన్, కనపర్తి.గంగాధర్, ఈదర.శ్రీనివాసులు, జగన్, రసూల్, శశిధర్, శ్రీనివాస్‌యాదవ్, వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిని పరామర్శించిన బీసీ.జనార్ధన్‌రెడ్డి, అబ్దుల్‌అజీజ్



**నెల్లూరు డిసెంబర్ 6, ప్రభాతవార్త–వైద్యం** ఇటీవల కాలంలో దుండగుల చేతిలో దాడికి గురై నగరంలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి .శ్రీనివాసులురెడ్డిని నెల్లూరు, ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బీసీ.జనార్ధన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్, నగర నియోజకవర్గ పరిశీలకులు మబ్బు.దేవనారాయణరెడ్డిలు పరామర్శించారు. అనంతరం అక్కడ వైద్యులను కోటంరెడ్డి ఆరోగ్య స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాసులురెడ్డి త్వరగా కోలుకుని పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ, తిరిగి పూర్తి స్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో గతంలో చురుగ్గా పాల్గొని వారు ఆకాంక్షించారు. ఈ పరామర్శలో వారితో పాటు జలదంకి.సుధాకర్, సాభిర్‌ఖాన్, మొయినుద్దీన్, కువ్వారపు.బాలాజీలు ఉన్నారు.

## రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబరు 6, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తి, కుళాయి, డ్రైన్ల తదితర రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయాలని సచివాలయ కార్యదర్శులను కమిషనర్ హరిత ఆదేశించారు. స్థానిక 17/2 ఆకుతోట సచివాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి, సచివాలయం పరిధిలోని గృహాలు, కమర్షియల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ చేశారా అని విచారించారు. కమర్షియల్ ఆస్తి పన్నులతో పాటు, ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సచివాలయం కార్యదర్శులకు ఆదేశించారు. మంచినీటి కొళాయిల నూతన కనెక్షన్ల మంజూరుకు ప్రజల్లో అవగాహన పెంచాలని, అనుమతులు లేని కనెక్షన్లపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యదర్శులంతా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫాం ప్రతిరోజూ తప్పక ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పేనేటి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్



**సైదాపురం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని ఎంఈఎఫ్ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ శేషు తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రావు విగ్రహాల ప్రాంగణంలో అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీస్ వర్గాల నాయకుల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. శేషు మా ట్లాడుతూ ప్రపంచ మేధావి, ఆర్థికవేత్త, రాజకీయవేత్త అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మన దేశంలో పుట్టడం గర్వకారణమని తెలిపారు. జెడ్పీటీసీ సభ్యులు పోలయ్య మాట్లాడుతూ తాను ఈరోజు ప్రజా ప్రతినిధిగా ఉన్నానంటే అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగమేనని తెలిపారు. బీసీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివా సులు, దళిత సంఘ నాయకులు మస్తాన్, ప్రభాకర్, రమేష్, పెంచలయ్య తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

## లింపా వైరస్‌పై ఆందోళన వద్దు



**విడవలూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త** విడవలూరు మండలంలోని పలు గ్రామాలైనా వరిణి,దండిగుంట ,గాజులదిన్నె ,రామతీర్థం,వావిళ్ల,చౌకచర్లలోని పలు ఆవులు అస్వస్దతకు గురైయ్యాయి. వీటి శరీర మంతా మొదట గడ్డలుగా మొదలై పుండ్లు రేగి రక్తకారుతు నడవలేని స్దితిలో ఉన్నాయి.ఇది గమనించిన గ్రామస్తులు పశువైద్యశాలలోని డాక్టర్ చంద్రమోహన్ కి తెలుపగా వెంటనే స్పందించి ఆవుల దగ్గరకు వెళ్లి వాటికి పరీక్షలు నిర్వహించగా లింపా వైరస్ గా నిర్ధారించారు. నిర్ధారణ అనంతరం తగిన వైద్యం అందించగా క్రమక్రమంగా తగ్గు ముఖం పట్టింది.ఈక్రమంలో డాక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతు ఇలాంటి లక్షణాలు ఏ ఆవులలో కనిపించినా తమ దృష్టికి తీసుకొని రావాలని ఆయన కోరారు.ఈ వ్యాధి ఒక ఆవు నుండి అన్ని ఆవులకు వ్యాప్తి చెందుతుందని గుర్తించిన వెంటనే వైద్యశాలకు తీసుకొని రావాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఎహెచ్‌ఎలు శ్రీనివాసులు, ప్రసాద్,సుభాషిణి, అటెండర్ బాస్కర్ పాల్గొన్నారు.

## ఎన్‌సిసి విద్యార్థులకు ఎ సర్టిఫికేట్లు ప్రదానం




**కావలి రూరల్, డిసెంబరు 6 ప్రభాతవార్త** కావలి పాతవూరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలకు చెందిన 2020–22 బ్యాచ్ ఎన్‌సిసి క్యాడెట్స్ 52 మంది ఎ సర్టిఫికేట్ కోర్సును పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మంగళవారం పాఠశాలలో సర్టిఫికేట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మతులసి మాట్లాడుతూ ఈ సర్టిఫికేట్‌తో ట్రిపుల్ ఐటి కళాశాలలో సీటు సాధించడానికి, ఉన్నత చదువులు, పోలీస్, ఆర్మీ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ లాంటి ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం పొందడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి మస్తాన్‌వలి, ఆర్మీ సిబ్బంది హవల్దార్ మహేష్, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు జనసేన ఘననివాళి



**నెల్లూరు,డిసెంబరు6 ప్రభాతవార్త–విద్య** భారత రా జ్యాంగ నిర్మాత, బారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళ వా రం నగరంలోని స్దానిక విఆర్‌సి సెంటర్‌లోని ఆయ న విగ్రహానికి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మ నుక్రాంత్ చెన్నారెడ్డి,నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు న్యాయవాదిగా, ఆర్ధికవేత్తగా, రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు భావి తరాలకు స్పూర్తిదాయకమన్నారు.రాజ్యంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం చిస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘనే ద్ ్యయంగా పాలిస్తున్న వైకాపా ప్రభుత్వానికి అంబేద్కర్‌కు నివాళులు అర్పించే అర్హతలేదన్నారు. అనంతరం నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు సామాన్య మద్యతరగతి కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ విద్యతో సమాజంలోని అంటరాని తనాన్ని ఏదిరించగలిగారన్నారు. బడుగు బలహీన, వర్గాల ఆశాజ్యోతిగా ఆయన చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. యువత ఆయన ఆశయస్ధానకు పాటుపడాలని కోరారు. రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుందని, అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు, హత్యలు వైకాపా ప్రభుత్వహయాంలో యదేశ్చగా సాగుతున్నాయన్నారు. దీనిని నివారించేందుకు రానున ్న రోజుల్లో ప్రజలు తమ అధినేత పవన్‌కళ్యాణ్‌కు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బెద్దపూడి సుధీర్, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నాయకులు కృష్ణారెడ్డి, సుల్తాన్, జీవన్,రమేష్, రాజు, అ జ య్ ు , బా బ ు , హరికృష్ణ, శ్రీనివాస్ ముదిరాజ్, కందుల మణి పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగండి



**ఉదయగిరి డిసెంబర్ 6 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయ గిరిలోని వైసిపి క్యాంపు ఆఫీసులో డాక్టర్ బిఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేటి యువతను ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ,ఆలోచనలను ,ఆదర్శాలను తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. 7 వ తేది విజయవాడలో జరిగే జయహో బిసి మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎంపిటిసి గొల్లపల్లి తిరు పతి,వైస్ ప్రెసిడెంట్‌ముత్తుజా,జిల్లా వక్ఫ్‌బోర్డు అద్యక్షులు గడియాల్సి యజ్దాని, ఎ స్‌సినాయకులు,వైసిపికార్యకర్తలు పాల్గొన్నారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... నెల్లూరు క్రైమ్, సంతపేట, దర్గామిట్ట,బారకాసు, కొండాపురం మండలంకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031